


అధ్యక్షులు
థామస్ ఎస్. మాన్‌సన్ చేత

# ప్రేమతో ప్రభువుకు సేవ చేయుము

తన ప్రాణమును రక్షించుకొనగోరువాడు దానిని పోగొట్టుకొనును, నా నిమిత్తమై తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని రక్షించుకొనును" (లూకా 9:24).

"ఇతరులకు సేవ చేయుటలో మనల్ని మనము కోల్పోతే తప్ప మన జీవితాలకు ఉద్దేశమేమి ఉండదని రక్షకుడు మనకు చెప్పుచున్నారని నేను నమ్ముచున్నాను. ఇతరులు ఎదిగి ఫలించుటకు తమను తాము కోల్పోయేవారు, వారి జీవితాలను రక్షించుకొనుచుండగా, తమకోసం తాము జీవించువారు చివరకు కృశిస్తూ ఉపమానంగా తమ జీవితాలను కోల్పోతారని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ అన్నారు.[1]

అధ్యక్షులు మాన్‌సన్ యొక్క పరిచర్య యొక్క వివరణలనుండి, వారు ప్రభువు యొక్క హస్తములలో ఉన్నారని మరియు నిత్యత్వము యొక్క దీవెనలు ఇతరులకు విశ్వాసముగా సేవ చేయు వారికి ఎదురుచూస్తున్నాయని ఆయన కడవరి దిన పరిశుద్ధులకు గుర్తు చేసారు.

## దేవాలయములో సేవ

"తెరను దాటి వెళ్ళిన వారి కొరకు ప్రతినిధిగల విధులను మనము నెరవేర్చినప్పుడు గొప్ప సేవ ఇవ్వబడును. అనేక సందర్భాలలో మనము ఎవరి కొరకు కార్యము చేస్తామో మనకు తెలియదు. మనము కృతజ్ఞతను ఆశించము, లేక మనము ఇచ్చేవాటిని వారు అంగీకరిస్తారనే అభయము మనకు లేదు. అయినప్పటికిని, మనము సేవ చేస్తాము, మరియు ఆ ప్రక్రియలో ఏ ఇతర ప్రయత్నము నుండి రాని దానిని మనము సంపాదిస్తాము: వాస్తవానికి మనము సీయోను కొండపై రక్షకులమౌతాము. భూమిమీద ఇక్కడున్న మన చేత దేవాలయములో ప్రతినిధి కార్యమును మనము చేసినప్పుడు, మన కొరకు ప్రతినిధి త్యాగముగా మన రక్షకుడు తన ప్రాణము నిచ్చినట్లుగా, మనము కూడ, స్వల్ప పరిమాణములో, ఆవిధంగా చేస్తున్నాము.

## మనము ప్రభువు హస్తములలో ఉన్నాము

"నా సహోదర, సహోదరిలారా, మన ఆసక్తి, మన ప్రోత్సాహము, మన సహకారము, మన ఓదార్పు, మరియు మన దయ అవసరమైన వారి చేత చుట్టబడియున్నాము, వారు కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులు, లేక క్రొత్తవారు కావచ్చు. సేవ చేయుటకు మరియు ఆయన పిల్లలను పైకెత్తు ఉత్తరువును కలిగి ఇక్కడ భూమిమీపైన మనము ప్రభువు యొక్క హస్తములు. ఆయన మనలో ప్రతిఒక్కరిపై ఆధారపడియున్నారు....

"మనమందరము పిలవబడిన ఆ సేవే ప్రభువైన యేసు క్రీస్తు యొక్క సేవ."[3]

### రక్షకుని నీడలో సేవ చేయుట

"క్రొత్త లోకములో, పునరుత్థానుడైన ప్రభువు ప్రకటించారు, 'నా సంఘములో మీరు చేయవలసిన విషయములను మీరు ఎరిగియున్నారు. ఏలయనగా నేను చేయగా మీరు చూచిన పనులను మీరు కూడ చేయవలెను. ఏలయనగా నేను చేయుట మీరు చూచిన దాని కూడ మీరు చేయవలెను' (3 నీఫై 27:21).

"'మేలు చేయుచు సంచరించిన. . . నజరేతు యొక్క యేసు' నీడలో మనము సేవ చేసినప్పుడు మనము ఇతరులను దీవిస్తున్నాము (అపొస్తలుల కార్యములు 10:38). భూమిమీద ఆయన పిల్లలకు మనము సేవ చేసినప్పుడు మన పరలోకమందున్న తండ్రికి సేవ చేయుటలో సంతోషమును మనము కనుగొనుటకు దేవుడు మనల్ని దీవించును."[4]

### సేవ చేయాల్సిన అవసరము

"సేవ చేయుటకు ఒక అవకాశము మనకు ఇవ్వబడాలి. చైతన్యముగా ఉండుటనుండి తొలగిపోయి లేక వెనక్కి తిరుగు వారు మరియు ఒడంబడిక లేకుండా ఉన్న సభ్యుల కొరకు, వారిని సమీపించు ఏదైనా మార్గము కొరకుమనము ప్రార్థనాపూర్వకంగా వెదకగలము. ఏదైనా పరిమాణములో సేవ చేయమని అడుగుట వారుపూర్తి చైతన్యమునకు తిరుగు ప్రేరేపకము కాగలదు. ఈ విషయములో సహాయపడగల ఆ నాయకులు కొన్నిసార్లు ఆవిధంగా చేయటానికి ఇష్టపడుట లేదు. జనులు మారగలరని మనస్సులో ఉంచుకొనుట మనకవసరము. వారు చెడు అలవాట్లు విడిచిపెట్టగలరు. వారు తప్పిదములనుండి పశ్చాత్తాపపడగలరు. వారు యాజకత్వమును యోగ్యతగా వహించగలరు. వారు ప్రభువుకు శ్రద్ధగా సేవ చేయగలరు."[5]

### మనము చేయగల సమస్తము చేస్తున్నామా?

"ప్రపంచమునకు మన సహాయము అవసరమై యున్నది. మనము చేయగల సమస్తమును మనము చేస్తున్నామా? మనము అధ్యక్షులు జాన్ టేలర్ యొక్క మాటలను గుర్తుంచుకొనుచున్నామా: "మీ పిలుపులను మీరు నెరవేర్చని యెడల, మీ బాధ్యతను మీరు చేస్తే మీరు రక్షించగల వారి కొరకు మిమ్మల్ని బాధ్యులుగా దేవుడు చేయును'? [సంఘ అధ్యక్షుల యొక్క బోధనలు: జాన్ టేలర్ (2001).] స్థిరముగా చేయాల్సిన పాదములు, పట్టుకొనాల్సిన చేతులు, ప్రోత్సాహించాల్సిన మనస్సులు, ప్రేరేపించాల్సిన హృదయాలు, మరియు రక్షించాల్సిన ఆత్మలున్నాయి. నిత్యత్వము యొక్క దీవెనలు మీ కొరకు వేచియున్నవి. ప్రేక్షకులుగా కాక మీరు సేవ. . . . యొక్క స్టేజిపై పాల్గొనువారిగా ఉండు విశేషావకాశము మీదే."[6]

### వివరణలు

1. "ఈరోజు నేను ఎవరికైనా నేను ఏమైనా చేసానా?" లియహోనా, నవ. 2009, 85.
2. "తిరిగి మనము కలుసుకొనే వరకు," లియహోనా, మే 2009, 113 (ఆం) 14.
3. "ఈరోజు నేను ఎవరికైనా ఏమైనా చేసానా?" 86, 87.
4. "The Savior's Call to Serve," *Liahona,* Aug. 2012, 5.
5. "See Others as They May Become," *Liahona,* Nov. 2012, 68.
6. "Willing and Worthy to Serve," *Liahona,* May 2012, 69.
7. *Teaching, No Greater Call: A Resource Guide for Gospel Teaching* (1999), 12.

### ఈ సందేశమునుండి బోధన

మీరు క్రీస్తు వంటి ప్రేమను కలిగియున్న యెడల, సువార్తను బోధించుటకు మీరు బాగా సిద్ధపడియుంటారు. ఇతరులు రక్షకుని తెలుసుకొనుటకు మరియు ఆయనను వెంబడించుటకు సహాయపడుటకు మీరు ప్రేరేపించబడియుంటారు."[7] మీరు దర్శించు వారి కొరకు హెచ్చైన దాతృత్వము కొరకు ప్రార్థించుటకు ఆలోచించుము. వారి కొరకు క్రీస్తు వంటి ప్రేమను మీరు వృద్ధి చేసినప్పుడు, ప్రభువును మరియు మీరు బోధించువారు ఇరువురిని మీరు అర్థవంతముగా సేవ చేయగలుగుతారు.

## యువత

# వేసవి సేవ

**ఎలిజబెత్ బ్లైట్ చేత**

ఒక వేసవిలో నేను ఒక పరాయిదేశములో ప్రత్యేక అవసరతలు గల పిల్లలతో పనిచేస్తూ సమయాన్ని గడిపాను. నేను మొదట పిల్లల్ని కలిసినప్పుడు, నేను చాలా భయపడ్డాను. నేను వారి భాషను మాట్లాడను, కాని నా ప్రతిస్పందనలందు ఆత్మ నన్ను నడిపిస్తుందని నేను నమ్మాను. ప్రతీబిడ్డను నేను తెలుసుకోగలిగినప్పుడు, ప్రేమించుటకు భాష అడ్డు కాదని నేను గ్రహించాను. నేను పిల్లలతో ఆడుకున్నాను, నవ్వాను మరియు చిత్రములు వేయుట చేసాను, మరియు వారి కొరకు పరిపూర్ణమైన ప్రేమను అనుభూతిచెందకుండా ఉండలేకపోయాను. పరలోక తండ్రి తన పిల్లల కొరకు కలిగియున్న ప్రేమను నేను వీక్షించాను, మరియు నా హృదయములో నిండిన సంతోషము వర్ణించలేనిది.

నేను ఇతరులకు సేవ చేసినప్పుడు, నేను సేవ చేయువారి కొరకు ప్రేమను మాత్రమే కాదు కాని పరలోక తండ్రి కొరకు ప్రేమను అనుభూతిచెందాను. "మీ తోటి ప్రాణుల యొక్క సేవలో మీరున్న యెడల, మీరు మీ దేవుని యొక్క సేవలో మాత్రమే ఉన్నారు" (మోషైయా 2:17). నా సేవ యొక్క ఉద్దేశము, పెద్ద సేవల ప్రాజెక్టులైనా లేక స్వల్పమైన దయగల చర్యల ద్వారా, దేవుని మహిమపరచుట (మత్తయి 5:16 చూడుము). నేను ఇతరులకు సేవ చేసినప్పుడు, పరలోక తండ్రి కొరకు నా ప్రేమను మరియు నాలో మండుచున్న క్రీస్తు యొక్క వెలుగును జనులు గుర్తిస్తారు.

***అమెరికా, వర్జినీయాలో రచయిత్రి నివసిస్తున్నారు.***

## పిల్లలు

# ప్రేమ యొక్క వలయములు

ఒక్కొక్కటి దాదాపు అంగుళము (2.5 సెం. మీ) వెడల్పు మరియు దాదాపు 8 అంగుళాలు (20 సెం. మీ) వెడల్పు గల 28 పలుచని కాగితములు కత్తిరించుటకు పెద్ద వారొకరు సహాయపడనిమ్ము. ఈ నెలలో ప్రతీరోజు, ఎవరైనా ఒకరికి మీ ప్రేమను చూపుటకు సేవపూరిత క్రియను చేయుము. మీ యింటిని శుభ్రపరచుటలో మీ తల్లిదండ్రులకు సహాయపడుము లేక పొరుగువాకి ఒక ప్రశంస వ్యాఖ్యానమును వ్రాయుము.

ప్రతీరోజు మీరెలా సేవ చేసారో మీ కాగితములలో ఒకదానిపై వ్రాయుము, మరియు ఒక వృత్తమును చేయుటకు కాగితము చివరలకు జిగురు అంటించుము. ఒక క్రొత్త కాగితము చివరలు కలిపి అతికించుటకు ముందుగా ముందు రోజు వృత్తము గుండా క్రొత్త కాగితము యొక్క ఒక చివరనుజారుస్తూ మీ వృత్తములను జతపరచుము. మీ ప్రేమ వలయములు ఎదుగుటను గమనించుము! ఫిబ్రవరి ముగిసిన తరువాత కూడ మీ సేవ వలయమునకు చేర్చుటను మీరు కొనసాగించవచ్చును.

© 2014 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/13. అనువాద ఆమోదము: 6/13. Translation of *First Presidency Message, February 2014* యొక్క అనువాదము, Telugu, 10862 421.

# యేసు క్రీస్తు యొక్క దైవిక మిషను: మంచి కాపరి

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము. అధిక సమాచారము కొరకు* reliefsociety.lds.org *వెళ్ళండి.*

రక్షకుని మిషను యొక్క దశలను వివరించు దర్శించి బోధించు సందేశముల క్రమము యొక్క భాగము.

మంచి కాపరియైన యేసు క్రీస్తు ఇలా బోధించెను:

"మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱెలు కలిగియుండగా వాటిలో ఒకటి తప్పిపోయిన యెడల అతడు తొంబది తొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయినది దొరకువరకు దానిని వెదక వెళ్ళడా? . . .

"మారుమనస్సు పొందు ఒక పాపి విషయమై దేవుని దూతల యెదుట సంతోషము కలుగునని మీతో చెప్పుచున్నానని" (లూకా 15:4, 7).

యేసు క్రీస్తు మంచి కాపరి అని మనము గ్రహించినప్పుడు, ఆయన మాదిరిని వెంబడించుటకు మరియు అవసరతలో ఉన్నవారిని సేవ చేయుటకు మన కోరిక వృద్ధి చెందును. యేసు అన్నారు: "నేను గొఱ్ఱెల మంచి కాపరిని, నేను నా గొఱ్ఱెలను ఎరుగుదును, నా గొఱ్ఱెలు నన్ను ఎరుగును. . . . మరియు గొఱ్ఱెల కొరకు నా ప్రాణము పెట్టుచున్నాను" (యోహాను 10:14–15). క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్త:ము వలన, ఇంటికి మన దారిని మనము కనుగొనకుండా మనలో ఏ ఒక్కరు ఎప్పటికీ తప్పిపోరు (లూకా 15 చూడుము).

అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ అన్నారు, "మందను సంరక్షించుట మన బాధ్యత. . . . మనలో ప్రతిఒక్కరము సేవ చేయుటకు ప్రతి మెట్టును తీసుకొందుముగాక."[1]

**లేఖనములనుండి**

కీర్తనలు 23; యెషయా 40:11; మోషైయా 26:21

మన చరిత్రనుండి

మొదటి ఉపశమన సమాజ సమావేశమునకు హాజరైన ఎలిజబెత్ యాన్ విట్నీ, 1830లో తన మార్పును గూర్చి చెప్పారు: "ఎల్డర్లు దానిని ప్రకటించినప్పుగా సువార్తను నేను వినిన వెంటనే, అది మంచి కాపరి యొక్క స్వరమని నేను దానిని ఎరుగుదును."[2] ఎలిజబెత్ మంచి కాపరి యొక్క స్వరమును వెంబడించెను మరియు బాప్తీస్మము పొంది, నిర్ధారణను పొందెను.

మనము కూడ మంచి కాపరి యొక్క స్వరమును వినగలము మరియు ఆయన బోధనలు ఇతరులతో పంచుకొనగలము. అధ్యక్షులు మాన్‌సన్ అన్నారు, "సేవ చేయుటకు మరియు ఆయన పిల్లలను పైకెత్తుటకు ఉత్తరువుతో, ఇక్కడ భూమిమీద మనము ప్రభువు యొక్క హస్తములైయున్నాము."[3]

తప్పిపోయిన గొఱ్ఱెలను ఒక కాపరి వెదకినట్లుగా, తప్పిపోయిన బిడ్డను తల్లిదండ్రులు వెదకవచ్చును. అధ్యక్షత్వములో రెండవ సలహాదారులైన జేమ్స్ ఈ. ఫౌస్ట్ (1920–2007) అన్నారు: "నీతి కలిగి, శ్రద్ధ కలిగి, మరియు వారి అవిధేయులైన పిల్లలకు బోధించుటలో ప్రార్థనాపూర్వకంగా ఉన్న విరిగి నలిగిన హృదయముగల తల్లిదండ్రులైన వారికి, మేము మీకు చెప్పుచున్నాము, మంచి కాపరి వారిని కావలికాయుచున్నాడు. దేవుడు మీ లోతైన విచారమును ఎరిగియున్నారు మరియు గ్రహించారు. నిరీక్షణ ఉన్నది."[4]

**వివరణలు**

1. Thomas S. Monson, "Heavenly Homes, Forever Families," *Liahona,* June 2006, 70.
2. నా రాజ్యములో కుమార్తెలులో, ఎలిజబెత్ యాన్ విట్నీ: ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము (2011), 128.
3. Thomas S. Monson, "What Have I Done for Someone Today?" *Liahona,* Nov. 2009, 86.
4. James E. Faust, "Dear Are the Sheep That Have Wandered," *Liahona,* May 2003, 68.

## *నేనేమి చేయగలను?*

1. రక్షకుడు మంచి కాపరి అని తెలుసుకొనుట మన జీవితాలలోనికి శాంతిని ఎలా తేగలదు?

2. సంఘ చైతన్యము నుండి "తప్పిపోయిన" వారికి లేక మన విశ్వాసమునకు చెందని వారికి మనము ఏ విధాలుగా పరిచర్య చేయగలము?

3. సువార్తను జీవించుట నుండి తప్పిపోయిన పిల్లలు గల తల్లిదండ్రులను నేనేవిధంగా బలపరచగలను?

© 2014 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/13. అనువాద ఆమోదము: 6/13.
Translation of *First Presidency Message, February 2014*యొక్క అనువాదము, 10862 421